# కొత్త కోవెలా కొత్త కోవెలా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

కొత్త కోవెలా కొత్త కోవెలా
నాల్గు దిక్కులా నడిమి యీ యిలా
కొత్త కోవెలా కొత్త కోవెలా
మానవా నవ మానవా
నీవు నిలచిన నెలవే కోవెలా
కొత్త కోవెలా కొత్త కోవెలా

నీ దయా కరమ్ము పిలిచే
నీ క్షమా జలమ్ము తడిపే
యెదల లోపలా యెదల వెలుపలా
పదము పదమున పసిడి కోవెలా (కొత్త కోవెలా)



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com

నీ సుధా స్వరమ్ము పలుకయి

నీ శ్రమా ఫలమ్ము పదమయి

అవతరించినా అందగించినా

అడుగు అడుగునా అలరు కోయిలా

కొత్త కోవెలా కొత్త కోవెలా

నాల్గు దిక్కుల నడిమి యీ యిలా

కొత్త కోవెలా కొత్త కోవెలా